

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 20 | జనవరి | 2026 | పేజీలు : 19




మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు ప్రణమిల్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రపంచస్థాయి గుర్తింపు కోసం మేడారానికి సరికొత్త రూపం

నా సంకల్పం సిద్ధించింది

సీఎం చేతులమీదుగా పునరుద్ధరించిన గద్దెల ప్రాంగణం ప్రారంభం

# మేడారంలో రేవంత్ తొలిపూజ



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 19 (మేజర్ న్యూస్) : మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తల్లుల చెంత ప్రణమిల్లారు. ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం మొక్కులు చెల్లించుకోవడంతోపాటు సమ్మక్క సారలమ్మ తల్లుల పైలాన్ ఆవిష్కరణతో ముఖ్యమంత్రి రెండు రోజుల మేడారం పర్యటన ముగిసింది. 2023 ఫిబ్రవరిలో మేడారం నుండి అప్పటివరకు రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కంటక పాలన నుంచి విముక్తి కలిగించేలా, తమను నమ్ముకున్న ప్రజల కోసం కాకతీయులపై మిగతా 2లో..



## సీఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

హైదరాబాదులో ఏర్పాటు కావాల్సిన క్యాబినెట్ మేడారం అడవుల్లో ఏర్పాటు అయింది

తల్లుల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పారు

మేడారం జాతరలో మొదటి ఘట్టం పూర్తి

బుధవారం మండమెలిగే పండగకు శ్రీకారం

విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క



2 లో

భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో

## అభివృద్ధి చేస్తాం

ప్రభుత్వానికి మహిళల పట్ల అపార గౌరవం ఉంది

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రూ.3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ లోని 5, 6, 7, 26వ వార్డుల్లో రూ.3 కోట్లతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు, మహిళా సంఘాలకు కోటి రూపాయల బ్యాంకు లింకేజీ, మిగతా 2లో..



7 లో

మేడారం మహా జాతరలో తప్పిపోతారనే

## భయం లేదిక..

జాతరలో 13వేల పోలీస్ సిబ్బంది

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల పై

## కేసు నమోదు చేయాలి

సిపికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు



3 లో

## సీఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

తాడ్వాయి, జనవరి 19 (మేజర్ న్యూస్ సూర్య) : ఆదివాసి ఆచార సాంస్కృతి సంప్రదాయాలతో మాస్టర్ ప్లాన్ తో చేపట్టిన అభివృద్ధి పనుల మొదటి ఘట్టం పూర్తి అయిందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనుసరి అనసూయ సీతక్క తెలిపారు. సోమవారం ఉదయం హరిత హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసిందని అన్నారు. ఈ బుధవారం పూజారులు మండే మెలిగే పండుగ జాతర ప్రారంభానికి శ్రీకారం అని, ఈ పండుగ నుంచి నిండు పండగ వరకు ఇదే రకంగా విజయవంతం చేయాలని కోరారు. తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా కవరేజ్ చేసిన మీడియా సోదరులందరికీ ఈ సందర్భంగా సీతక్క ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులపాటు ఇక్కడ యావత్ క్యాబినెట్ ఉండడం, క్యాబినెట్ సమావేశాన్ని ఇక్కడే ఏర్పాటు చేసి పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రకటించడం ములుగుకు గర్వకారణం క్యాబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన అధికార యంత్రంగా అందరికీ అభినందనలు అటెండర్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు, హోంగార్డుల నుండి డీజిపి వరకు కష్టపడి పనిచేసి క్యాబినెట్ సమావేశాన్ని, సీఎం పర్యటనను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు నిన్న క్యాబినెట్ సమావేశం, గద్దెల ప్రాంగణ ప్రారంభోత్సవం, సీఎం మంత్రుల దర్శనాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి చిన్న లోపల లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ కీర్తి స్ఫూర్తి నీ నింపుకొని మహిళలు ఎన్నో విజయాలు సాధించేందుకు సీఎంతో పాటుగా పెద్ద ఎత్తున మహిళలకు దర్శనాలు చేసుకున్నారని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో రేవంత్ తొలిపూజ

మొదటి పేజీ తరువాయి..

కత్తి దుసిన వీర వనితలైన సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకుని, ఆ స్ఫూర్తిని పునికి పుచ్చుకొని రాష్ట్రంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టి ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ప్రజా పాలనలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రపంచ ఖ్యాతి తెచ్చే విధంగా రూపొందిస్తామని చేసిన నా సంకల్పం ఇప్పుడు సిద్ధించిందని, వన దేవతలకు దక్షిణ భారతదేశంలోనే కుంభమేళా తరహాలో గుర్తింపు తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి హైదరాబాద్ బయట రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మేడారంలో నిర్వహించడంతోపాటు 250 కోట్ల రూపాయల వ్యయంతో మేడారం అభివృద్ధి, గద్దెల పునరుద్ధరణ పనులు పూర్తిచేసి సోమవారం ఉదయం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా సహచర మంత్రులు, ఎంపీలు,





ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి అధికారుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైలాన్ ఆవిష్కరించారు. ఆదివారం రాత్రి మేడారంలోని హరిత కాకతీయ హోటల్లో బస చేసిన ముఖ్యమంత్రి సహా మంత్రులు, అధికారులు సోమవారం ఉదయం గద్దెల ప్రాంగణానికి వచ్చారు. ఆదివాసి గిరిజన సంప్రదాయ పద్ధతిలో డోలు వాయిద్యాలు, నృత్యాలతో ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అఖండమైన స్వాగతం లభించింది. అనంతరం తన మనుమడితో కలిసి వన దేవతలకు తులాభారం వేసి (బెల్లం) 68 కిలోల ఎత్తు బంగారం మొక్కు తీర్చుకున్నారు. అనంతరం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు చేరుకొని పసుపు కుంకుమ బండారి సమర్పించి చీరే సారతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రివర్గ సహచరులందరిని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సన్మానించారు. ఆ తర్వాత హెలికాప్టర్లో హైదరాబాదు బయలుదేరారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



మొదటి పేజీ తరువాయి..

20 లక్షలు వడ్డీ లేని రుణాలు పురపాలక పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులు నివాసాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రజల రక్షణకు 3 కోట్ల వ్యయంతో పటిష్టమైన రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి మహిళలు పట్ల అపారమైన గౌరవం ఉందని తాము అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. సంక్రాంతి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరెలు ఇస్తామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు అర్హత ఆధారంగానే ఇస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, పెంట్రోల్ బంకులు ఇస్తున్నామని తెలిపారు. నిధులు, నీళ్లు, నియమాలు కోసం ఏర్పడిన తెలంగాణలో గత 10 సంవత్సరాలు వెనుకబాటుకు గురైందని, ఉద్యోగాలు రాలేదని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేయకట్టగానే గ్రూప్ 1,2 ,3 వన్ ఉద్యోగాలతో శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీకి చర్య లు తీసుకున్నట్లు తెలిపారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు ప్రజల ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం మీకు అన్నివేళల్లో అండగా ఉంటుందన్నారు. అన్ని కులాల వారికి మున్సిపల్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి సమ్మక్క సారక్క దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు, పేరు మార్పిడి సొంతింటికలను సాకారం చేస్తామని తెలిపారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చుట్టూ అడవి ఉందని అడవి జంతువులు కాలనీలోనికి ప్రవేశించి ప్రజలను బయ బ్రాంతులకు గురి చేసేవని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు రక్షణ గోడ లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ రక్షణ గోడ నిర్మాణం వల్ల అడవి జంతువుల నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. లక్ష జనాభా ఉన్న భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో సిసి రోడ్లు, మరుగు మరుగు కాలువలు నిర్మాణం, అన్ని కులాలవారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధి సహకరించాలని ఆయన సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్లు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విఓ సంఘాలకు భూములు కేటాయిస్తే అట్టి భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేసి మహిళలకు ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల సంతోషమే ఈ రాష్ట్రానికి సుభిక్షమని తెలిపారు. ఆడబిడ్డలు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వెజిటేబుల్ మార్కెట్, బంజారా భవన్, అంబేద్కర్ భవన్, మున్సిపాలిటీలో సిసి రోడ్లు, మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. 500 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం, 664 కోట్ల రూపాయలతో భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు నాలుగు వరుసల రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణ పనులు రెండు సంవత్సరాలలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో 155 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఎం 14 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి పనులు చేస్తున్నామని, 48 లక్షలుతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసామని, ఒక కోటి 10 లక్షలతో సింగరేణిలో సిటీస్కాన్ యంత్రం, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మూడు కోట్ల 44 లక్షలతో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 12 కోట్ల హెచ్ఎ ఎఫ్సి సి ఎస్ ఆర్ నిధులతో ఎం ఆర్ ఐ ఏర్పాటు చేసేసినట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గాంధీ నగర్ వద్ద 60 ఎకరాల్లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోటంచ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సి ఎస్ ఆర్ నిధులు 20 కోట్లతో పట్టణంలో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో రోడ్లు, విద్యుత్ లేని వార్డులు ఉండొద్దని స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో నీటి కొరత, కుక్కలు, కోతులు బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధాన కూడళ్ల అభివృద్ధికి 12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీఓ



కార్యాలయానికి 10 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. భూపాలపల్లి డిపోకు 20 నూతన బస్సులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన హయాంలో అభివృద్ధి చేయకపోతే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగనని ఆయన స్పష్టం చేశారు. 14 వేల కోట్ల భారం పడుతున్నా పేదవాళ్ల సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి వార్డుకు 20 చొప్పున 600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 53 కోట్ల రూపాయలతో ఏటీసీ కేంద్ర ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 కోట్లతో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించి 200700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు స్పష్టం చేశారు. శిక్షణ కేంద్రం ద్వారా యువత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 కోట్లతో కమలాపూర్ నుండి నార్లపూర్ వరకు బిటి రోడ్డు నిర్మా ణం, 6 కోట్లతో గణపురం రహదారి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోటి రూపాయలు బ్యాంక్ లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. భూపాలపల్లి, కాటారం డివిజన్ల లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పిడి రాజేశ్వరి, ఎంపీడిఓ తరుణ్ ప్రసాద్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.

## రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలకు

# బస్సు సౌకర్యం కల్పిస్తాం

రాష్ట్రవ్యాప్తంగా 95 డిపోలు 341 బస్టాండ్లు 10 వేల బస్సులు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రేగొండ మండల కేంద్రంలో రూ.3 కోట్ల 70 లక్షలతో బస్సు షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆర్టిసి పేదల సంస్థ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోరూ. 3 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణపనులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 95 డిపోలు 341 బస్టాండ్లు ఉన్నాయని రోజుకు 10 వేల బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రతి రోజు 35 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి గ్రామానికి బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 కోట్లతో బస్టాండ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2012 తదుపరి ఒక్క ఆర్టీసీ బస్సు కొనుగోలు చేయలేదని తాము అధికారం చేపట్టిన తర్వాత నూతన బస్సులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆర్థిక సంక్షేమం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదీని ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో సంస్థను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టీసీ మనందరి సంస్థఅని దీనికి ఓనర్లు ఎవరూ ఉండరని ప్రజలే ఓనర్లు అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ తదుపరి మేడారంలో మొట్టమొదటిసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. సారలమ్మ-సమ్మక్క తల్లుల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రేగొండ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయటం ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. నిర్మాణం వల్ల చిట్యాల, గోరికొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. 2009లో నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి బస్టాండ్ కావాలని ఎన్నో ప్రయత్నాలు జరిగినప్పటికీ నెరవేర్లేదని తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చినట్లు తెలిపారు. ఈ బస్టాండ్ లో బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2 సంవత్సరాల్లో నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన 24 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ హక్కులు కల్పించామన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 2వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కావొచ్చాయని త్వరలో గృహప్రవేశాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యం కొరకు అదనపు బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేడారం వెళ్లే భక్తులకు ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రూ.3.75 కోట్లతో నిర్మించిన ఈ బస్టాండ్ ప్రజలకు అందుబాటులోకి రానుండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ ఈడీ సలోమన్, ఆర్ఎం విజయభాను డిఎం ఇందూ, ఆర్టిఓ సంధాని, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.









## మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రుణాలు చెల్లించడం లో జిల్లా మహిళ లు ముందంజ

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక ఓం సాయి గార్డెన్ లో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు.కార్యక్రమం లో భాగంగాజనగామ మున్సిపాలిటీ పరిధిలో గల 354 సంఘాలకు గాను ఒక కోటి 3 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు.18 సంవత్సరాలు వచ్చిన ప్రతీ ఒక్క మహిళ అలాగే దివ్యంగులు కూడా మహిళా సంఘం లో సభ్యత్వం తీసుకునేందుకు ప్రభుత్వం సవరణ చేసిందని తెలిపారు.ప్రమాద బీమా, రుణ బీమా వల్ల మహిళా సంఘ సభ్యులకు భద్రత కలుగుతుందని, జిల్లా లో ప్రమాద భీమా, లోన్ భీమా ద్వారా 30 నుంచి 40 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చిందన్నారు.సభ్యత్వం తీసుకున్న ప్రతీ ఒక్కరి కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.విద్య మీద మహిళలు దృష్టి పెట్టి వారి పిల్లలను మంచిగా చదివించాలన్నారు.గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో రాష్ట్ర స్థాయి లో జిల్లా మూడవ ర్యాంక్ సాధించిందని, అందులో ఆడపిల్లలే ముందంజ లో ఉన్నారన్నారు. అలాగే పట్టణ ప్రజలు పారిశుధ్య నిర్వహణ లో తమ వంతు సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూరుణాలు తీసుకోవడం లో, అట్టి రుణాలను తిరిగి చెల్లించడం లో సభ్యులు మన జిల్లా లో ముందంజ లో ఉన్నారన్నారు. కలెక్టర్ కృషి తోప్రజల అందుబాటులోకి బతుకమ్మ కుంట అభివృద్ధి జరిగిందన్నారు.మహిళలు తమ ఇంటిని శుభ్రం చేసుకున్నట్లు చుట్టూ పరిసరాలను కూడా శుభ్రం గా ఉండేటట్లు చూడాలన్నారు. కార్యక్రమం లో ఆర్డీ ఓ గోపి రాం, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రాజ్ యాదవ్, పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల పై కేసు నమోదు చేయాలి

### సిపికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

హనుమకొండ, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య, సిపిఐ వంద సంవత్సరాల బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ ఎస్ పార్టీ పై చేసిన వ్యాఖ్యల పై సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం బీఆర్ఎస్ నేతలతో కలిసి వారు సిపి కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగామాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాదన కోసం బీఆర్ ఎస్ పార్టీ 14 సంవత్సరాలు అలుపెరుగని ఉద్యమం, పోరాటం చేసిందని గుర్తు చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన, ప్రతీకార పాలన సాగుతుందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఖమ్మం బహిరంగ సభలో పాల్గొని మతిభ్రమించి మాట్లాడారని అన్నారు. తెలంగాణ పార్టీ గద్దెలు కులుతాయంటే కాంగ్రెస్ పార్టీ మనుగడే ఉండదని హెచ్చరించారు. రైతు రుణ విమోచన కమిషనర్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలలో ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేదని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులకు

# వేగంగా పరిష్కారం చూపాలి




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ 19 జనవరి : 2026 ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులకు వేగంగా పరిష్కారం చూపాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జిల్లా కలెక్టర్కు అందజేశారు. మొత్తం 71 వినతులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 26, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 18, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారులతో నేరుగా సంప్రదించి, సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, వివిధ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వినతులను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు ప్రజావాణి పోర్టల్లో అప్లోడ్ అవుతున్నాయని, పరిష్కరించిన దరఖాస్తులను కూడా తప్పనిసరిగా పోర్టల్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేనిచో సమస్య పరిష్కారమైనప్పటికీ పోర్టల్లో పెండింగ్లో ఉన్నట్లు చూపబడతాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సుమ ఉమారాణి, డీబీసీడీఓ పుష్పలత, డీసీఓ నీరజ, ల్యాండ్ సర్వే ఏడి శ్రీనివాస్, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గణపురం మద్యం షాపుల సిండికేట్ పై ప్రజావాణిలో గ్రామస్థుల ఫిర్యాదు

గణపురం రూరల్, జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో రెండు మద్యం షాపులు ఒకే చోట సిండికేట్ గా ఏర్పడి నిర్వహిస్తున్న విషయమై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గణపురం యువకులు సంతకాల సేకరణ చేసి లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదారులు మాట్లాడుతూ – గణపురం మండల కేంద్రంలో గత కొద్ది సంవత్సరాలుగా రెండు బ్రాండి షాపులను టెండర్ల ద్వారా నిర్వహించడం జరుగుతుందని అదేమాదిరిగా ఈ సంవత్సరం కూడా 2 బ్రాండ్ షాపులకు టెండర్లు ఇవ్వగా రెండు షాపుల యాజమానులు కలిసి కుమ్మకై సిండికేట్ చేసుకోవడం జరిగిందని ఒకే షాపులో మద్యం అమ్మకాలు జరుపుతూ బయట బెల్టుషాపులకు మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తున్నారు. రెండు బ్రాండి షాపుల్లో 4ఫ్రిజ్లను ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపవలసి ఉండగా కేవలం ఒకే షాపులో 2 ఫ్రిజ్లను మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల బీర్లు కొనుగోలుదారులకు కూలింగ్ బీర్లను అందించడంలో ప్రతి రోజు కూడా విఫలం అవుతున్నారు. అదేవిధంగా ఒకే బ్రాండి షాపు కావడంతో గణపురం (ములుగు) ప్రధాన రహదారిపై వందల కొద్ది బైక్స్ ఇతర వాహనాలు ఇష్టానుసారంగా నిలిపేయడంతో ప్రయాణికులు, ఇతర వాహనదారులు గ్రామస్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. అదే విధంగా గ్రామంలోని అనేక మంది వయస్సు పైబడినవారు మద్యం కొనుగోలు చేయాలంటే సుమారు 2 నుంచి 3కిలోమీటర్లు నడవవలసి వస్తుంది. కావున జిల్లా ఎక్సైంజ్ అధికారి స్పందించి వెంటనే మండల కేంద్రంలోని రెండు వేరువేరు షాపులను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు లేనిపక్షంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యువకులు సంతకాలు చేసిన ఫిర్యాదు పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ కు అందజేశారు.

# మహిళ సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




ఉచిత బస్సు ప్రయాణ పథకం

వడ్డీ లేని రుణాలు

మహిళా స్వయం శక్తి సంఘాల నిర్మాణం

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి






తొర్రూరు జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): మహిళల సాధికారతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాలయశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని బీఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, సబ్సిడీలు అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఉచిత బస్సు ప్రయాణం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సంక్షేమ పథకాలను ప్రత్యేకంగా అమలు చేస్తుందన్నారు. గతంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించాలంటే పార్టీ మారాలని అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేకూరే విధంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామన్నారు. దానిలో భాగంగా తొర్రూరు పట్టణానికి చెందిన 114 స్వయం సహాయక సంఘాలకు రూ.22,30,982 విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆమె సూచించారు. మహిళలు సంఘటితంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని, స్వయం సహాయక సంఘాలు సామాజిక మార్పుకు శక్తివంతమైన వేదికలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్డీఏ అధికారి, మధుసూదన్ రాజ్ మున్సిపల్ కమిషనర్, శ్యాంసుందర్ తహశీ ల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు టిఎల్ఎఫ్ కట్టమ్మ మెప్మా అధికారులు, తొర్రూరు పురపాలక సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
కుటుంబ సమేతంగా మేడారం
సమ్మక్క సారలమ్మ తల్లి మొక్కులు
చెల్లించుకోగా పలువురు
మంత్రులు సైతం తల్లులకు
మొక్కులు చెల్లించుకున్నారు...
మేడారం పర్యటన సందర్భంగా
ముఖ్యమంత్రి పర్యటన
దృశ్యమాలిక












# మహిళలను కోటీశ్వరులను చేయడమే
# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### నడికూడ మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రం భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి పాల శీతలీకరణ కేంద్రం భవన



నిర్మాణానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్





రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు మహిళలతో పరకాల ఇందిరా మహిళా శక్తి డెయిరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రం భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం చెందడానికి పాడి పరిశ్రమలు అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వ సహకారంతో డెయిరీ ని అభివృద్ధి సాధించే విధంగా కృషి చేయాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప సంకల్పంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఈ మహా యజ్ఞంలో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు



## మహిళల ఆర్థిక అభివృద్ధే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

### వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క





మహబూబాబాద్ సూర్య జనవరి19మేజర్ న్యూస్): మహిళల ఆర్థిక అభివృద్ధే ఇంది రమ్మ ప్రభుత్వం లక్ష్యమని ఉప ముఖ్యమం త్రి, ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.సోమవారం రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని



రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. అనిల్ కుమార్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మా ట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని,మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన రాజు, మహబూ బాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.హెచ్.ఎస్.ఓ. మరియన్న , మెప్మా అధికారి విజయ, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రతిభావంతులైన క్రిడాకారులను గుర్తించాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 19మేజర్ న్యూస్): ప్రతిభా వంతులైన క్రిడాకారులను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సిఎం కప్ క్రీడా పోటిల ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం సి.ఎం కప్ కు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారుల ను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు, ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు, ఫిబ్రవరి 3 నుండి 5 వరకు, జిల్లా స్థాయి పోటీలు, ఫిబ్రవరి 9 నుండి 12 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని అన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 20 నుండి 23 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను క్లస్టర్లుగా విభజించినట్లు తెలిపారు.గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడలను,గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహిం చేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు .సర్పంచులు,ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్సైట్ (satg.telangana. gov.in/cmcup) లేదా 'ఇక ఇఞ' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు.గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యల కు పరిష్కారం త్వరగా చూపాలి



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: ప్రజల సమస్య లకు వెంటనే పరిష్కారం జరగాలని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన వినతులను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వినతులను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి సంబందింత దరఖాస్తు దారుడికి సమాచారం అందించా లన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 20 దరఖాస్తు లు వచ్చినట్లు తెలిపారు.కార్యక్రమం లో ఆర్డివో గోపిరామ్, వివిధ శాఖలకి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# గ్రామానికి సర్పంచే కింగ్



**శ్రీరాముడి పాలనను ఆదర్శంగా తీసుకోవాలి**

**ప్రజల్లో గుర్తింపు పొందేలా గ్రామాలను అభివృద్ధి చేయాలి**

**టెక్నాలజీ వినియోగించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**గంగదేవి పల్లిలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న 84 మంది సర్పంచ్ లు**

గీసుగొండ జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామానికి సర్పంచే కింగ్ అని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.దేశంలోనే ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు నాలుగు విడతల్లో ఏర్పాటు చేశారు.సోమవారం మొదటి విడతలో భాగంగా గీసుకొండ,సంగెం,చెన్నారావు పేట మండలాలకు సంబంధించిన 84 మంది సర్పంచుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని కలెక్టర్ సత్య శారద ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా.సత్య శారద మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు శ్రీరామునిలా పరిపాలించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పారదర్శకంగా పరిపాలన చేపట్టాలని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకొని అనునిత్యం కృషి చేయాలని కోరారు.వరంగల్ మహానగరం రాష్ట్రంలో రెండో రాజధానిగా అవతరించబోతుందని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు అన్నారని ఆమె గుర్తు చేశారు.వరంగల్ జిల్లా సర్పంచులు అందరూ ఏఐ వంటి టెక్నాలజీలను వాడి స్మార్ట్ పరిపాలన చేసి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను ఆదర్శ జిల్లాగా చేయాలన్నారు.అన్ని ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పట్టు కలిగి ఉండి పరిపాలన ఎలా చేయాలేనిది నేర్పించడమే ఈ శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు.అనంతరం శిక్షణ శిబిరం వద్ద ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రాంరెడ్డి, వరంగల్,నర్సంపేట డీఎల్పీఓ లు వేదవతి,రాజీవ్,ఎంపిడిఓ లు వి.కృష్ణవేణి, యల్.అరుంధతి,రవీందర్,స్వచ్ భారత్ కన్సల్టెంట్ యం. శ్రీనివాస్, ఎంపీఓ అంబటి సునిల్ కుమార్,రాజు సీసీ బి.సురేష్,టివోటీలు పాక శ్రీనివాస్,కూచన ప్రకాష్,చంద్రకాంత్,జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి,స్థానిక సర్పంచ్ కూసం స్వరూప రమేష్,పంచాయితి కార్యదర్శి కె.రమ్య కుమారి,సర్పంచ్ లు వీరగొని రాజ్ కుమార్,రడం భరత్, కన్నెబోయిన యమున, అర్పిత, స్వప్న, మానస,శ్రావణ్, అఖిల్,వజ్ర రాజు పలు గ్రామాల సర్పంచులు,పంచాయితి కార్యదర్శులు,క్లస్టర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.








## మహిళల భద్రతకు పోష్ యాక్ట్-2013ను ఖచ్చితంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: మహిళల భద్రతకు పోష్ యాక్ట్ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారంవరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్-2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోష్ యాక్ట్-2013కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి శాఖాధిపతి, కార్యాలయ అధికారి పై ఉందని పేర్కొన్నారు. పోష్ యాక్ట్-2013 ప్రకారం 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పనిచేసే ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో మహిళా అధ్యక్షురాలు ఉండాలని, బయటి నిపుణుడిని కూడా సభ్యుడిగా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని గోప్యతతో, నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. పోష్ యాక్ట్పై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండేలా తరచూ శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. పోస్టర్లు, కరపత్రాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్డీఓ లు సుమారు, ఉమారాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరలో తప్పిపోతారనే భయం లేదిక

## జాతరలో 13వేల పోలీస్ సిబ్బంది


ములుగు ప్రతినిధి/తాడ్వాయి జనవరి 19మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణా కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేస్తుంది. మంత్రి సీతక్క మేడారం మహా జాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని మరీ పని చేస్తున్నారు.ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు.దీంతో మేడారం జాతర సకల హంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది.

**మేడారం మహా జాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్...**

జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏ ఐ) ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి, జాతరలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ను ప్రారంభించారు.

**టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థ.**

మేడారం 2.0'లో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపోకుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు 'టీజీ-క్వెస్ట్' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీ



రోడ్లపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంటాయి.

**13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులు.**

అవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్-టిల్ట్-జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి. తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్ లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుంది.

**జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్.**

దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను తీసుకు వస్తున్నారు. వొడాఫోన్-ఐడియా సహకారంతో ఈ విధానం అందుబాటులో ఉంటుంది.

**క్యూఆర్ కోడ్ గల జియో ట్యాగ్లతో తప్పిపోకుండా చర్యలు.**

పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్లను వాడుతారు. దీంతో వారు ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్ ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు.**

తెలుగు, ఇంగ్లీష్తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు పనిచేస్తున్నాయి. పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద 'ఫేస్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్-టైమ్ అలర్ట్ సిస్టమ్ను కూడా సిద్ధం చేశారు.

## వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క




ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 19 (మేజర్ న్యూస్): మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు,




ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా పని చేయాలి

### పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజా

### పల్లె పాలన పైన పట్టు సాధించాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకమని పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజా అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు గ్రామ పంచాయతీ పాలన, విధులు, అభివృద్ధి కి సంబందించిన వివిధ అంశాల పైన 5 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజా, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి, ఇంచార్జి డీపీవో వసంత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి విడత లో భాగంగా పాలకుర్తి, దేవరోప్పుల, కొడకండ్ల మండలాల కు సంబందించిన సర్పంచ్ ల పరిచయ కార్యక్రమం జరిగిన అనంతరం పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజా మాట్లాడుతూ సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం పల్లెల్లో సుపరిపాలనకు బాటలు వేయనుందన్నారు.గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటేబాధ్యత యుతంగా సర్పంచ్ లు పని చేయాలన్నారు. సర్పంచ్ లు బాగా పని చేస్తేనే రాష్ట్ర స్థాయి లో వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందని తెలిపారు.పంచాయతీ రాజ్చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో భాగం గా క్షుణ్ణం గా అవగాహన చేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉంటుందన్నారు.ప్రతీ గ్రామం శుభ్రం గా, పచ్చదనం తో ఉండాలన్నారు.జిల్లా కలెక్టర్



రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో సర్పంచ్ లది ప్రధాన పాత్ర ఉందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి, విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదల కు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు.మానవత్వ కోణం లో పని చేయాలని సూచిస్తు డిజిటల్ గవర్ననెన్స్ కి దోహద పడాలన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు. అనంతరం సర్పంచ్ లకు ట్రైనింగ్ కిట్స్ ను అందించారు. కార్యక్రమం లో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సర్పంచ్ లు పాల్గొన్నారు







## రెండవ రోజు వరంగల్ జిల్లా సైన్స్ ఫెయిర్ కు పోటెత్తిన విద్యార్థులు

### శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదికైన ప్రదర్శన

### సైన్స్ ఫెయిర్ ను సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

### విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

### కలెక్టర్ డాక్టర్ సత్యశారద

### 6000 మంది విద్యార్థులు, వెయ్యి మంది సందర్శకుల రాక



వరంగల్ ,జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళ పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవారడ్స్ మనక్, ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు సోమవారం ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద₹ విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో మున్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు.శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.జీవవిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ, నీటి నిర్వహణ, పునర్వినియోగ శక్తులు, వ్యవసాయ యాంత్రీకరణ, సుస్థిర అభివృద్ధి, రోబోటిక్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు వంటి విభాగాల్లో విద్యార్థులు సరికొత్త నమూనాలు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు.జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. డిసెంబర్ రెండవ వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులను పంపిస్తామని తెలిపారు. విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. రైతులకు ఉపయోగపడే స్మార్ట్ సీడ్ ప్లాంటర్, అప్రమత్తత కలిగించే రోడ్ యాక్సిడెంట్ అలర్ట్ సిస్టమ్, నీటి కొరత నివారణకు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ మోడల్, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, పారిశుద్ధ్యానికి సెన్సార్ ఆధారిత డస్ట్ బిన్, అనారోగ్యులను పర్యవేక్షించే హెల్త్ మానిటరింగ్ బ్యాండ్, శారీరక శ్రమ తగ్గించే శ్రామికుల కోసం బరువుల మోయు యంత్రం లాంటి ప్రాజెక్టులు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.పాఠశాల విద్యార్థుల్లో సమాజ సేవ భావన పెంపొందించేందుకు, సమస్యలను శాస్త్రీయ పద్దతిలో విశ్లేషించి పరిష్కార



మార్గాలను ఆచరణలోకి తేవడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు.ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది. ఈ వేదిక మా లోతైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చింది అని చెప్పారు. ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారుకావడానికి ఇది గొప్ప పునాది అని అన్నారు.కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై ఈరోజు సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, మంగళవారం ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

# ప్రధాన రహదారి వెంట ముళ్ళ పొదల తొలగింపు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్



టేకుమట్ల జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల నుండి చిట్యాల ప్రధాన రహదారి వెంట వెళ్ళు మార్గంలో రామకృష్ణాపూర్ (టి )శివార్లో మూలమలపుల వద్ద వాహనదారులకు ప్రమాదకరంగా ఉన్న ముళ్ళ పొదలను డోజర్ తో తొలగించినట్లు టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని ప్రధాన రహదారుల వెంట మూల మలుపులలో ఉన్న ముళ్ళ పొదలను తొలగించడం జరిగిందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులందరూ రోడ్డు భద్రత పాటించాలని, విధిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, అతివేగంగా వాహనాల నడిపి ప్రమాదాలు సంభవించి చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని, ప్రమాదాల నివారణకు వాహనదారులందరూ వేగం తగ్గిస్తూ వాహనాల నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలుకు వెళ్తారని, వాహనదారులు విధిగా సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని లేనిచో జైలుకు వెళ్తారని, ఎస్ ఐ దాసరి సుధాకర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, కానిస్టేబుల్ నాగరాజు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు క్యాబినెట్ తీర్మాణం పట్ల హర్షం




### సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

ములుగు రూరల్, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ములుగు జిల్లాలోని ఆయా మండలాలకు గోదావరిజలాలను అందించేందుకు తీర్మాణిస్తూ ములుగు మండలంలోని పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.143కోట్లతో అనుమతి ఇవ్వడంపట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఆమోదంతో ములుగు మండలంలోని పొట్లాపూర్, పత్తిపల్లి, జగ్గన్నపేట, మదనపల్లి, జంగాలపల్లి, బండారుపల్లి గ్రామాలకు చెందిన రైతులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, ఉత్తంకుమార్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సుమారు 30చెరువులు, కుంటలకు జలకళ రావడంతోపాటు 7500ల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుందని హర్షం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బానోతు రవిచందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మంత్రి సీతక్క ఇచ్చిన హామీ పమేరకు ప్రాజెక్టుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. పంటలకు సాగునీరు అందించేందుకు మంత్రివర్గ సమావేశంలో తీర్మాణం చేసినందుకు గాను రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ అధికార ప్రతినిధి గండ్రత్ జయాకర్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, ఎల్లావుల అశోక్ యాదవ్, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వానాకాలం పంట సన్నవడ్లకు బోనస్, యాసంగి బందు ఇవ్వాలి

### మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం రూరల్ జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లో భాగంగా రైతులు పండించిన పంటకు బోనస్ ఇవ్వాలని, అలాగే యాసంగి వరి నాట్లు వేస్తున్న తరుణంలో రైతు బంధు నిధులు విడుదల చేయాలని గణపురం సొసైటీ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రైతులపై నిర్లక్ష్యం చేస్తుందని, ఎన్నికల ముందు అన్ని పంటలకు గిట్టుబాటు ధర, వరి ధాన్యానికి బోనస్ అని చెప్పి గెలిచిన తర్వాత సన్నాలకే అని అదికూడా వానాకాలం పంటకు మాత్రమే అని అంటున్నారని అవికూడా ధాన్యం అమ్ముకొని నెలలు గడిచిన ఇప్పటికి రాలేదని, అలాగే రైతుబంధు 10 వేలను రూ. 15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని నాట్లు వేస్తున్న క్రమంలో పెట్టుబడి సాయంగా వెంటనే రైతు బంధు నిధులు విడుదల చేయాలని పూర్ణచంద్రారెడ్డి అన్నారు.

# క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచుతాయి



## స్టేషన్ ఘనపూర్ ఎస్ఐ వినయ్ కుమార్

స్టేషన్ ఘనపూర్, జనవరి19,మేజర్ న్యూస్(సూర్య):క్రీడలు క్రీడాకారుల దేహదారుఢ్యాన్ని పెంచుతాయని ఎస్ ఐ వినయ్ కుమార్ అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చంద్రు తండా గ్రామ పరిధిలోని మాన్ సీంగ్ తండాలో నాయక్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాలాల్ ప్రీమియర్ లీగ్-2 ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎస్ ఐ వినయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ బ్యాటింగ్,బౌలింగ్ చేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల క్రీడాకారుల మధ్య స్నేహాభావం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ 5000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు టోపీలు అందజేశారు.ఇందులో మొదటి బహుమతి 25000 లు,రెండవ బహుమతి 15000 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ బహుకరణ ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు 9573830964,9701601277 నెంబర్లను సంప్రదించాలని



వారుకోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచు భూక్య అరుణ రాంసింగ్,ఉప సర్పంచ్ నునావత్ లచ్చిరామ్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ యాకాంబరం, వార్డు సభ్యులు,రెండు తండాల పెద్దలు పాల్గోన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి




## తహసిల్దార్ కే విజయలక్ష్మి

టేకుమట్ల జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలు వారికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసి సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి అన్నారు. ప్రజావాణిలో భాగంగా భూమి సమస్య పరిష్కారం సంబంధించిన రెండు దరఖాస్తులు వచ్చాయని, అందులో ఒకటి మండల సమైక్య భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని దరఖాస్తు వచ్చినట్లు తహసిల్దార్ కే విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జి సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పనపల్లి పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు

కన్నాయిగూడెం, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం చుట్టూ పిచ్చి మొక్కలు అధికంగా పెరిగి విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పాఠశాల హెడ్ మాస్టర్ వేణుగోపాల్,ఉప సర్పంచ్ చీదరి సుమన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఉప సర్పంచ్ డోజర్, జేసీబీ ఏర్పాటు చేసి పాఠశాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో పాఠశాల ప్రాంగణం శుభ్రంగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.








# మహిళ మండల కమిటీ ఎన్నిక



మహా ముత్తారం జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలో ఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు,ఆదేశాల మేరకు మహాముత్తారం మండల మహిళా అధ్యక్షురాలు ధర్మా సోత్ సుజాత గారి ఆధ్వర్యంలో మహిళ మండల, కమిటీని ఎన్నుకున్నారుఉపాధ్యక్షురాలుగా :- పోలం రమా. ప్రధాన కార్యదర్శి:- చిక్కింటి లక్ష్మి, కార్యదర్శి:- బంధం స్వప్న.కోశాధికారి:- గుడిపాటి వెంకటమ్మలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ధర్మసోత్ సుజాత ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షురాలు, బొచ్చు సులోచన, బౌతులక్ష్మి, మంద రాజక్క, కోడి రమ, వాసం శాంత కుమారి, జక్కుల లక్ష్మి, స్వరూప, రమనీల, ఈశ్వరి, కమల, బుచ్చక్క, లక్ష్మి,.. తదితరులు పాల్గొన్నారు.

## పలిమేల మండల తహసిల్దార్ కార్యాలయంలో

# ప్రజావాణి కార్యక్రమం

## రెండు దరఖాస్తుల స్వీకరణ



పలిమెల జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ ప్రజావాణి కార్యక్రమం ను నిర్వహించారు. మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ను తహసిల్దార్ అనిల్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్క రించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలుపుతూ రెండు దరఖాస్తుల వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ, పంకెన మరియు పలిమెల క్లస్టర్ లకు చెందిన గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## నగరంపల్లి తండాలో బోరు మోటార్ బిగింపు



గణపురం రూరల్, జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: నగరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడి తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకుగాను సోమవారం స్థానిక సర్పంచ్ గుడారి హైమావతి ధనుంజ ఆధ్వర్యంలో బోరు మోటర్ ను బిగించారు. కాలనీలో తాగునీటి సమస్య లేకుండా మోటార్ బిగించడం జరిగిందని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడబోయిన సంతోష్, ఉప సర్పంచ్ దంసాని శ్రీకాంత్ భూక్య తావూరు నాయక్ తొట్ల రాజగోల్ల శ్రీపెల్లి రమణాచారి జాలిగాపు రవి దేవేందర్ శ్రీ పెల్లి ప్రవీణ్ చారి సీతారాం నాయక్ రాంజీ నాయక్ రాజు నాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది ఎండి మహబూబ్ పాషా దబెట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్

### గొర్రెకుంట క్రాస్ వద్ద అరైవ్..అలైవ్..పై అవగాహన

గీసుగొండ జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ సూచించారు.సోమవారం గొర్రెకుంట గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై ఆటో డ్రైవర్లు,స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటిస్థామని గ్రామస్థులతో సీఐ విశ్వేశ్వర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ ప్రతివ్యక్తి సురక్షి తంగా తమ గమ్యస్థానం చేరుకోవడమే లక్ష్యంగా అరైవ్.. అలైవ్.. కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపడం,సేఫ్ అండ్ డిఫెన్సింగ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చున్నారు.కారు,ఇతర పెద్ద వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు.వాహన దారుడి వద్ద డ్రైవింగ్ లైసెన్స, ఇన్సూరెన్స, రిజిస్ట్రేషన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని పలు



సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్.ఐ కుమార్, స్థానిక ప్రజల,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎండి బషీర్ ను సన్మానించిన తిరుపతిరెడ్డి

తొర్రూరు జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక మండలం చెర్లపాలెం గ్రామ మైనారిటీ సెల్ కమిటీని ఆదివారం గ్రామ మైనారిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎం.డి. బషీర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి బషీర్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...గ్రామ స్థాయిలో మైనారి టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేయాలని, సంఘాన్ని మరింత బలో పేతం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మైనారిటీలకు సమర్థంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బషీర్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధి, సంఘ బలోపేతానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉప సర్పంచ్ జినుగ రవిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, వార్డు స భ్యులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జ్లు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



# నూతన ఇందిరమ్మ ఇంటి గ్రుహ ప్రవేశ కార్యక్రమం

వెంకటాపురం నూగూరు జనవరి 19 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బి సి మర్రి గూడెం గ్రామ పంచాయతీ లోని మర్రి గూడెం గ్రామంలో మోటం రాజేష్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గ్రుహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి సి మర్రి గూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గం.ఈ సందర్భంగా లబ్ది దారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ, పేదలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని అయిదు లక్షల రూపాయల నుండి పదిలక్షల కు పెంపు,గ్రుహ అవసరాలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం పేదల పాలిట వరంగా మారాయి అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు చిడెం శివ యువ నాయకులు బాలసాని వేణు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు







## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా

### కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని హామీ



గీసుగొండ జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మరియాపురం,గంగదేవిపల్లి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన రగుసాల మల్లయ్య, పెంతల కొమురయ్య, గూడ సంతోష్ కుమార్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.వారి కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,నాయకులు బోడకుంట్ల ప్రకాశ్,ముంత రాజయ్య కంబాల కోటి,చల్లా రాజు,రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం : ఎంపీడీవో నిశాంత్



మహా ముత్తారం జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: ముత్తారం మండల అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఎంపీడీవో నిశాంత్ ,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీ ప్రకాష్ రెడ్డి, మండల వైద్యాధికారి దీప్తి ,మండల వెటర్నరీ అధికారి భరత్ , ఏపీవో కుమార్ ,ఏపిఎం వనిత ,ఎంపీడీవో స్టాఫ్ ,పంచాయతీ కార్యదర్శులు తరపున ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శుభాకాంక్షలు తెలుపుతూ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాలు.మరియు మండలం అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచులకు గ్రామాల అధికారులకు మండల అభివృద్ధి అధికారి నిశాంత్, పలు సూచనలు చేశారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి అందజేత మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



మల్హర్, జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు సోమవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి మంజూరైన ఎల్ఓసిని అందజేశారు. వైద్య ఖర్చుల కోసం ఎల్ఓసి మంజూరు చేయించి కష్ట కాలంలో అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామాలు అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలి

### సర్పంచ్ ల శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్: సర్పంచ్ లు ఐదేళ్లు విజయవంతంగా పనిచేసి అభివృద్ధిలో ప్రజల మన్నులు పొందాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోభూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గణపురం, మహదేవపూర్ మండలాల సర్పంచ్ లకు 5 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.5 రోజుల పాటు 19 అంశాలపై పంచాయతి రాజ్ అధికారులు సమగ్రమైన శిక్షణ ఇస్తారని ఒక్క రోజు గైర్హాజరు కాకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు చాలా కీలకమని సూచించారు. ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావా లన్నారు. గౌరవాన్ని కాపాడుతూ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని సూచి ంచారు. మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్మించి గ్రామాభివృద్ధికి ప్ర ణా ళి కలు రూపొందించాలని అన్నారు. మీ ఊరికి మీరే అభివృద్ధి ప్రదాతలని ఎలాంటి వత్తిడిలు, విభేదాలకు తావులేకుండా ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని కాపాడాలని సూచించారు. సర్పంచులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజలు మెచ్చేలా సేవలందించి మన్నులు పొందాలని సూచించారు.గ్రామ సమస్యలు సర్పంచ్ లకే తెలుస్తాయని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధే మీ ధ్యేయం కావాలని సూచించారు. పదవులు కోసం కాకుండా అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని, ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో పెత్తనం చేయొద్దని, అధికారాన్ని అభివృద్ధి సంక్షేమానికి వినియోగించాలని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మాట్లాడుతూ అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో సర్పంచుల బాధ్యత చాలా కీలకమన్నారు. గ్రామాలు అభివృద్ధి ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామాలే పట్టణాలను పట్టుకొమ్మలని తెలిపారు. సర్పంచులు టీం వర్క్ గా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచులే కీలకమని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామసభలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మీ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి సాధించాలని స్పష్టం చేశారు . అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గణపురం, మహదేవపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.







## విశ్వసనీయ వార్తల వేదిక

# సూర్య నేటి దినపత్రిక

### సూర్య నేటి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్క సత్యనారాయణ గౌడ్




పరకాల, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: విశ్వసనీయ వార్తల వేదిక సూర్య నేటి దిన పత్రిక అని పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన శారద పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మార్క సత్యనారా యణ గౌడ్ అన్నారు. సోమవారం సూర్య నేటి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో సూర్య నేటి దిన పత్రిక క్రియాశీల పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ క్రమంలో పత్రిక ప్రత్యేక స్థానం సాధించిందని కొని యాడారు. డైనమిక్ పేజీలతో ఎప్పటి వార్తలు అప్పుడే ప్రజలకు చేరవేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ధైర్యం గా వెలుగులోకి తీసుకు వస్తూ సమాజహితానికి అంకితంగా సూర్య నేటి దిన పత్రిక పని చేస్తుందని ప్రశంసించారు. కార్యక్రమంలో సూర్య బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం, ఉపాధ్యాయులు సంతోష్ , పాని తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

హనుమకొండ, జనవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్.రవి, డి ఆర్ డి ఓ మేన






శ్రీను, మెప్మా పీడీ జోనా, కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. పట్టణాలలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి పట్టణం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలోని వార్డుల వారీగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్యను ఆదేశించారు. వార్డుల వారీగా ఎక్కువమంది సిబ్బందితో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, డిఆర్డిఏ డీపీఎంలు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి పట్టణం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు.



# మోడీ పథకాలే ఎన్నికల ప్రచార అస్త్రాలు

- బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు
- సర్వేలన్నీ బీజేపీకే అనుకూలం
- కేసముద్రం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ కుసుమ సతీష్



కేసముద్రం జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలే బిజెపి ప్రచార అస్త్రాలు అని ఆ పార్టీ మహబూ బాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో కేసముద్రం మున్సిపాలిటీ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల డివిజన్ల వారిగా జరిగిన సన్నాహక సమావేశంలో కేసముద్రం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ కుసుమ సతీష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆరచవతీతీచస్ లను ప్రజలు నమ్మేస్థితిలో లేరని,స్థానిక సంస్థల్లోనూ రాష్ట్రంలోనూ బిజెపి నాయకత్వం వైపు ప్రజలు చూస్తున్నారని, సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని,ప్రతి ఒక్క అభ్యర్థి సమన్వయంతో చాకచక్యంగా వ్యవహ రించి కేసముద్రం మునిసిపాలిటీలోని 16 డివిజన్లలో కనీసం 10 డివిజన్లు కైవసం చేసుకుని కొత్తగా ఏర్పడిన మున్సి పాలిటీలో కాషాయం జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు ఎట్లయితే కేంద్రం నుండి నిధులు వస్తాయో మున్సిపాలిటీలో కూడా కేంద్రం నుండి నిధులు వస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం చేసేదేమీ లేదని కేసముద్రం మున్సి పాలిటీని గెలిపించి నట్లయితే అమృత్ పథకం కింద కేసముద్రం మున్సిపాలిటీనీ చేర్చి ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే అవకాశం కల్పించాలని కోరారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మెజారిటీ మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను కైవసం చేసుకోబోతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్ , జిల్లా ఉపాధ్య క్షుడు పొదిలి నరసిం హారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఓలం శ్రీనివాస్, గాంతి వెంకట్ రెడ్డి, భువనగిరి ఉపేందర్, లెంకలపల్లి శీను,నవీన్, చంద్రకళ ,బచ్చు లక్ష్మీనారాయణ, లెంకలపల్లి శ్రీనివాస్, సింగంశెట్టి మధుకర్, బొద్దుల సతీష్,సంపత్, కొండపల్లి మహేందర్ రెడ్డి, మల్యాల రాములు, జంగిటి అనిల్, వేం సందీప్ రెడ్డి, జాటోత్ సురేష్,భాస్కర్,వీరభద్ర చారి, శ్రీను పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి
- స్వయం సహాయక సంఘాలకు చీరల పంపిణీ




కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని నిరుపేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కేసముద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం కేసముద్రం రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో స్వయం సహాయక సంఘాలకు సుమారు 300 చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,జిల్లా రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, కేసముద్రం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు గొప్ప వరం

## - గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్

నర్సింహులపేట జనవరి 19 సూర్య మేజర్ న్యూస్. సీఎంఆరచవతీతీచఫ్ చెక్కులు నిరుపేదలకు గొప్ప వరం. గ్రామ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు రామన్నగూడెం గ్రామానికి చెందిన దుండి జంపయ్యకు 35000 వేల రూపాయల చెక్కును సోమవారం గ్రామ నాయకుల సమక్షంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఈ నిధులు ఎంతో ఆసరాగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండగాని వెంకన్న, మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, కొత్త నరసింహారెడ్డి, సర్వేశ్, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యాకూబ్ జానీ, పాల్గొన్నారు.



# వడ్డెర సంఘ గ్రామ అధ్యక్షుడిగా గొల్లెన అశోక్



భీమదేవరపల్లి, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య): ముల్కనూర్ గ్రామ వడ్డెర సంఘం ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కులసంఘ నాయకులు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా కొత్త బాధ్యతలను అప్పగించినట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో గ్రామ వడ్డెర సంఘ అధ్యక్షుడిగా గొల్లెన అశోక్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అల్లెపు వెంకటేష్‌ను, ప్రధాన కార్యదర్శిగా అల్లెపు అశోక్‌ను నియమించారు. అలాగే కోశాధికారులుగా గొల్లెన మహేష్, రాకేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కులసంఘ పెద్దలు, గ్రామ ప్రముఖులు, సంఘ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా బొమ్మిశెట్టి రమేష్



భీమదేవరపల్లి, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి రమేష్‌ను తెలంగాణ వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గండికోట సంపత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముల్కనూరులో నిర్వహించిన తెలంగాణ వడ్డెర సంఘం సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలు మల్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వడ్డెరలు ఇప్పటికీ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, కష్టాన్ని నమ్ముకుని జీవించే వర్గాల అభ్యున్నతికి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు చేపడుతున్నామని, వడ్డెరలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందేలా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడిగా సూర రవీందర్, కార్యదర్శిగా వల్లేపు మహేందర్‌తో పాటు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్



ఆత్మకూరు జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్టు ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి- రాజు ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి -రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సేవలు కొనసాగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి- రాజుతో పాటుగా తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బూర దేవేంద్ర -రాజేందర్ ,వివో ఏ విజయలక్ష్మి, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీ పైన కాషాయజెండా ఎగురవేయాలి

## - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





నర్సంపేట జనవరి19, సూర్య ( మేజర్ న్యూస్): నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధంగా ఉండి మున్సిపాలిటీ పైన కాషా జండా ఎగిరే విధంగా కృషి చేయాలి. అని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విచ్చేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రానున్న నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 30 వార్డులలో అభ్యర్థులుగా నిలబడి మున్సిపాలిటీ పైన కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడాలని, బిఆరచవతీతీచస్ మరియు కాంగ్రెస్ అవినీతి పాలనను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు,అవినీతి పరమైన బిఆరచవతీతీచస్ దౌర్జన్యపరమైన కాంగ్రెస్ పాలనను మరియు 420 హామీలను చూసి ప్రజలు విసుకు చెందారని ప్రజలందరూ కూడా బిజెపికి ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అందరు కూడా బూత్ పటిష్టంగా చేసుకొని గడప గడపకు మోడీ గారు చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలను మరియు పథకాలను తీసుకెళ్లాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వీ రాజ్ , జూలూరి మనీష్ గౌడ్ , శీలం సత్యనారాయణ, బాల్నే జగన్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత మరియు పట్టణ నాయకులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సూర్య నేటిదినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ

## - ప్రజలకు ప్రభుత్వానికి వారధి సూర్య నేటి దినపత్రిక
## - నర్సంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)
## - యం. సాయి రమణ




నర్సంపేట జనవరి 19,సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట పట్టణంలోని నర్సంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సిఐ ) సాయిరమణ చేతులమీద సూర్య నేటి దినపత్రిక పత్రిక క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంనికి వారధి గా ఉంటూ ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటడుతూ ఉండేది జర్నలిస్టే అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటు ప్రజల సమస్యల కు అండగా ఉండాలని వారు అన్నారు. సూర్య నేటి దినపత్రిక ప్రజల మన్ననలు పొందిది వాస్తావలు ఉన్నది ఉన్నట్టు అందించే పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమలో రిపోర్టర్ మిత్రులు రవి, కృష్ణ, జె రవి తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ కథనాలకు ప్రతీక సూర్య దినపత్రిక

## - తహసిల్దార్ సునీల్ రెడ్డి
## - దంతాలపల్లి సర్పంచ్ పొన్నోటి బాలాజీ







దంతాలపల్లి, జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య),:సమాజంలో చోటు చేసుకుంటున్న సామాజిక,రాజకీయ,వర్తమాన అంశాలను వాస్తవ రూపంలో ప్రజల ముందుకు తెచ్చే దినపత్రికలలో సూర్య ముందు వరుసలో ఉంటుందని, పక్షపాతం లేని వాస్తవ కథనాలకు ప్రతీక సూర్య దినపత్రిక అని తహసిల్దార్ సునీల్ రెడ్డి, దంతాలపల్లి సర్పంచ్ పొన్నోటి బాలాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 2026 సంవత్సరానికి సంబంధించిన సూర్య నూతన క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వాస్తవ పరిస్థితులకు దర్పణంలా సూర్య దినపత్రికను చెప్పవచ్చుని, మారిన సాంకేతికతకు అనుగుణంగా డిజిటల్ వెర్షన్ లో సైతం వేగంగా కథనాలు ప్రచురిస్తూ పాలకుల,అధికారుల మన్ననలను పొందడంలో ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్,చిల్ల రామకృష్ణ బొల్లు వీరన్న ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



పెద్దవంగర : జనవరి 19: (సూర్య న్యూస్): ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ అనిల్ అన్నారు. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద అనపురం శ్యామ్ అధ్యక్షతన నిర్వహించిన విలేజ్ లెవెల్ ఫైనాన్షియల్ లిట్రసి అవేర్నెస్ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్బిఐ మేనేజర్ అనిల్ తో పాటు స్థానిక సర్పంచ్ పారిజాత, ఏపిఎం పాషా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని మరియు ఆన్ క్లైమ్డ్ డిపాజిట్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలని, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపురం వినోద్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, సీఎస్పీ రామ్మూర్తి, నెల్లికుదురు కౌన్సిలర్ లు జే నవీన్, బి మహేష్ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు



బచ్చన్నపేట జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ సిబ్బంది గా పనిచేసిన మర్రి చంద్రయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు మర్రి చంద్రయ్య పార్థివ దేహానికి వద్దకు వెళ్లి ఘనంగా నివ్వాళార్పించారు అనంతరం వారు మాట్లాడుతూ తను గ్రామానికి చేసిన సేవలను మరచిపోలేమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా చంద్రయ్య కుటుంబ సభ్యులు సర్పంచ్ విజయ సోములుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుండెంగలో ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం





గూడూరు జనవరి 19 మేజర్ న్యూస్( సూర్య):మండలం లోని గుండెంగ గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యా తండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి స్థానిక సర్పంచ్ పశువైద్యాధికారి డాక్టర్ . పరికి శ్రీనాథ్ పి వి సి నాయకపల్లి హాజరై రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దూడలకు ప్రతినెలకు ఒకసారి నట్టల మందు 6 నెలల వయస్సు వచ్చే వరకు క్రమం తప్పకుండా త్రాగించాలని కేవలం ఆడ దూడలు మాత్రమే పుట్టే సెమెన్ అందుబాటులో ఉందన్నారు దీనిని రైతు సోదరులు వినియోగించు కోవాలి కోరారు ఈ శిబిరంలో 55 పశువులు రాగా 15ఎదకు రాని పశువులకు చికిత్సలు 21దూడలకు నట్టల నివారణ మందులు, 4గర్భకోశ వ్యాధులు, 10 చూడినిర్ధారణ 5పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి పుల్ సింగ్ బి సుధాకర్ ఏ భాస్కర్ గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# సర్వేను అడ్డుకున్న అఖిలపక్ష నాయకులు, రైతులు

## - వెనుతిరిగిన తహసీల్దార్-పోలీసులు

గార్ల, 19 జనవరి సూర్య (మేజర్ న్యూస్) గార్ల మండల పరిధి ముల్కనూర్ పంచాయతీ లోని మున్నేరు పై ప్రాజెక్టు నిర్మించకపోగా సాగు నీరు, తాగు నీటిని పాలేరుకు తరలించుక పోయందుకు తప్పించుకున్న 98 జీవో వెంటనే రద్దు చేయాలని, 35 వేల ఎకరాలకు సాగు, తాగు నీరు అందించే 2076 జీవో ను తక్షణమే అమలు చేయాలని కోరుతూ.. రైతులతో కలిసి అఖిలపక్షం ఆధ్వర్యంలో సర్వేకు వచ్చిన తహసీల్దార్ తో సహా అధికారులను అడ్డుకున్నారు. సోమవారం మండల పరిధి ముల్కనూర్, దుబ్బగూడెం పంచాయతీల పరిధిలోని రైతు మార్కెట్ వద్ద ఆందోళన కారులు సర్వేకు వచ్చిన అధికారులను అఖిలపక్షం నాయకులు, ఆ ప్రాంత రైతులు మూకుమ్మడిగా బెటాయించి అడ్డుకున్నారు. గోబ్యాక్.. గోబ్యాక్, ఏజెన్సీ 1/70 యాక్టుని ఖుని చేయొద్దని ఖచ్చితంగా అమలు చేయాలని పలు నినాదాలు చేస్తూ.. పట్టు పట్టారు. అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. పాకాల ఏటిపై ప్రాజెక్టు నిర్మాణం చేపడితే.. బయ్యారం, గార్ల, డోర్నకల్, కామేపల్లి, సింగరేణి లతో పాటు ఖమ్మం రూరల్ మండలాలలో 35 వేల ఎకరాలకు సాగు నీరు పుష్కలంగా అందుతుందని, పంటలు సమృద్ధిగా పండుతాయాని, వ్యవసాయ కూలీలకు చేతినిండా పనులు దొరుకుతాయాని డిమాండ్ చేశాను. దీంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చేసేది లేక తహసీల్దార్ శారధా, రెవెన్యూ సిబ్బంది తో సహా డిఎస్పీ, ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, పోలీసులు వెను తిరిగి వెళ్ళరు. ఈ కార్యక్రమంలో మున్నేరు జల సాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మన్ నాయక్, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, పానుగంటి రాధా కృష్ణా, కత్తి సత్యం, అజ్మీరా వెంకన్న, నక్క శివ కృష్ణలతో పాటు రైతులు శ్రీకాంత్, చిన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గూడూరు జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని హనుమన్ తండా గ్రామానికి చెందిన భూక్య దూద్య తండ్రి దేవుల, 75 సంవత్సరాలు అను వ్యక్తి ఎరువులు తీసుకురావడం కోసం గూడూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో మట్వాడకు చెందిన షేక్ నాగులు పాష తండ్రి చాంద్మియా టి ఆర్ నెంబర్ ఆటో లో వెళుతున్న క్రమంలో శ్రీ హనుమాన్ తండా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ దగ్గరలో గల రోడ్డు పక్కన ఉన్నటువంటి టేకు చెట్టుకు ఆటో ఢీకొట్టగా కింద పల్టీ కొట్టగా ఆటోలో ఉన్న భూక్య దూద్య మరో ఇద్దరు ఈసం పల్లవి 30 సంవత్సరాలు యశ్వర్ధన్ 12 సంవత్సరాలు లకు గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ లో మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తుండగా రాత్రి 7 గంటల ప్రాంతంలో భూక్య దూద్య మరణించడం మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారని ప్రమాద సంఘటనపై మృతుడి కుమారుడు భూక్య లక్ష్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందనిఎస్సై బి గిరిధర్ రెడ్డి తెలిపారు.

# గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకు

## - సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
## - దంతాలపల్లి సర్పంచ్ పొన్నోటి బాలాజీ





దంతాలపల్లి, జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తామని గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కాలనీలో పేర్ల సుబ్బమ్మ ఇంటి నుండి రేబెల్లి వెంకటమ్మ, బెల్లీ యాదగిరి ఇంటి నుండి కిన్నెర సారయ్య ఇంటి వరకు రు.5 లక్షల వ్యయంతో ఎనచవతీతీచరచవతీతీచజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను డోర్నకకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని, గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి వెంకన్న,వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి,బొల్లు వీరన్న,సంపత్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## - జిల్లాస్థాయి క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచిన ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అభినందనలు
## - ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. కవిత





ఆత్మకూరు జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూరు విద్యార్థులు తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో అద్భుత విజయం సాధించారని ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి .కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొన్న జ్యోత్స్న, సిద్దార్థ , స్రవంతి – ప్రథమ బహుమతి హాసినీ, షమిమ – తృతీయ బహుమతి సాధించారని,ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారికి సమర్థవంతమైన సహకారం అందించిన అధ్యాపక బృందాన్ని కళాశాల తరఫున హృదయపూర్వకంగా అభినంది స్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా మన కళాశాల విద్యార్థులు ఇలాంటి విశిష్ట విజయాలు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులను క్విజ్ పోటీలకు తీసుకెళ్లిన, బి. దిలీప్‌కుమార్ కు ప్రత్యేక అభినందనలు, అలాగే తెలుగు భాషను సులభంగా, ఆసక్తికరంగా బోధించి విద్యార్థులు జిల్లా స్థాయిలో విశిష్ట విజయాలు సాధించేలా మార్గదర్శనం చేసిన మన తెలుగు అధ్యాపకులు వర్ణం కరుణాకర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు అని వారిని అభినందించారు.విజేతలందరికు హృదయపూర్వక శుభాకాంక్షలు అని విద్యార్థులను దీవించారు.




# మహబూబాబాద్‌లో జనసేన పార్టీ కొత్త కార్యాలయం ప్రారంభం



మహబూబాబాద్ టౌన్, జనవరి 19 , మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కొత్త కార్యాలయాన్ని సోమవారం చిరంజీవి ఫ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్?డీ మునీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 15వ, 30వ వార్డుల నుంచి వివిధ పార్టీ నేతలు జనసేనలో చేరారు. మునిసిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ దాసరి రావిష్ 15వ వార్డు నుంచి కే. ఉదయ్ కుమార్, 30వ వార్డు నుంచి వేర్పుల ప్రత్యూషను అభ్యర్థులుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి మునీర్, దాసరి అర్పిక, మోదుగు కాటయ్య, చక్రపాణి గౌడ్, ఆదర్ల రఘు, గోపాల్, ఆసిఫ్, చింతా రమేష్, సందీప్, వివేక్, పార్టీ నేతలు, సైనికులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లుట్ల వంతెన వద్ద 'అరైవ్ అలైవ్'

- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం
- పాల్గొన్న డీసీపీ రాజామహేంద్ర నాయక్ , నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ





లింగాలఘణపురం జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల్లో భద్రతా స్పృహ పెంపొందించడమే లక్ష్యంగా, 'అరైవ్ అలైవ్'కార్యక్రమంలో భాగంగా నెల్లుట్ల వంతెన వద్ద భారీ అవగాహన సదస్సు నిర్వహించబడింది. అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంగా గుర్తించిన ఈ వంతెన వద్ద స్థానిక ప్రజలకు మరియు వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల డీసీపీ రాజమహేంద్ర నాయక్,, రఘునాథపల్లి సీఐ, నేషనల్ హైవే, అధికారులు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్, స్థానిక సర్పంచ్, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. నెల్లుట్ల వంతెన వద్ద ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను ఎన్.హెచ్ అధికారులతో కలిసి అధికారులు సమీక్షించారు. అక్కడ తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు, సూచిక బోర్డుల ఏర్పాటుపై చర్చించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెల్మెట్ మరియు సీటు బెల్టు ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ముఖ్యంగా వంతెనలు మరియు మలుపుల వద్ద పాటించాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు, వాహనదారులకు వివరించారు. అధికారుల సందేశం:"ప్రతి ప్రాణం విలువైనది. రోడ్డు నిబంధనలు పాటించడం కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, సురక్షితంగా ఇంటికి చేరడానికి. నెల్లుట్ల వంతెన వంటి ప్రమాదకర ప్రాంతాల్లో వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలి," అని డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, వాహనదారులు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రతి విద్యార్థి భవిష్యత్తుకే ఆదర్శనీయం

- ప్యానెల్ తనిఖీ బృందం
- విజయవంతంగా సాగిన టీజీఎంఎస్ ప్యానల్ ఇన్‌స్పెక్షన్




నెల్లికుదురు జనవరి19 మేజర్ న్యూస్(సూర్య) ఆదర్శ పాఠశాల బోధనాభ్యాసం ప్రతి విద్యార్థి భవిష్యత్తుకి ఆదర్శనీయంగా మారిందని జిల్లా ఆదర్శ పాఠశాలసీనియర్ మోస్ట్ ప్రిన్సిపాల్ ఎండి అఖ్తరజ్జమాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మహబూబాబాద్ జిల్లా ఆదర్శ పాఠశాలల సీనియర్ మోస్ట్ ప్రిన్సిపాల్ నేతృత్వంలోప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. అనంతరంవారుమాట్లాడుతూపాఠశాలలోని బోధన విధానాలను, ఉపాధ్యాయుల నిబద్ధతను,విద్యార్థుల అభ్యాసన స్థాయిని పరిశీలించామని, ముఖ్యంగా ఉపాధ్యాయులు అమలు చేస్తున్న ఆధునికబోధనా పద్ధతులు ప్రశంసనీయంగా ఉన్నాయని అన్నారు. పాఠశాలప్రిన్సిపాల్ ఉపేందర్ రావు సమర్థవంతమైన పరిపాలన, విద్యా నిర్వహణ,పర్యవేక్షణ,క్రమశిక్షణపాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నామని ప్యానల్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# ప్రతిరోజు నర్సరీలను గ్రామపంచాయతీ కార్యదర్శులు సందర్శించాలి

- నర్సరీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- కొంతమంది కార్యదర్శులు తమ పద్ధతులను మార్చుకోవాలి
- ఎంపీడీవో గుండె బాబు
- మండలంలోని శంభునిపల్లి గ్రామ నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

కమలాపూర్ జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న నర్సరీ ని సోమవారం ఎంపీడీవో గుండె బాబు పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రెండు రోజులలో అన్ని గ్రామాలలో ఉన్న నర్సరీల లో ఎర్ర మట్టి తీసుకువచ్చి గ్రామాలకు నిర్దేశించిన ప్రకారము బ్యాగ్ లు నింపి విత్తనాలు సేకరించి బ్యాగ్ లలో వేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో కనీసం 50 మందికి తగ్గకుండా కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని అన్నారు. క్షేత్ర సహాయకుడు వారి వారి గ్రామాల్లో మార్చి 31 వరకు 7000 పని దినాలు ఉపాధి హామీ కూలీలకు కల్పించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నర్సరీలు పరిశుభ్రంగా ఉండటం లేదని రెండు రోజులలో నర్సరీలను పరిశుభ్రం చేయాలని గతంలో పలుమార్లు శుభ్రం చేయాలని ఆదేశించినప్పటికీ కొంతమంది కార్యదర్శులు, సిబ్బంది నిర్లక్ష్యం చేశారని ఇప్పుడు కూడా అలానే చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు నర్సరీని పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంభునిపల్లి గ్రామ క్షేత్ర సహాయకుడు మోడెం తిరుపతి వన సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- డిఎస్పీ ఎన్ తిరుపతి రావు



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 19మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పక్క పాటించాలని డిఎస్పీ ఎన్ తిరుపతి రావు అన్నారు. సోమవారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని జెఎన్?టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ, పోలీసులు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించామని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం సాయి చరణ్, కళాశాల ప్రిన్సిపల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల పట్ల చిత్తశుద్ధి లేని సీఎం పర్యటన

## - క్యాబినెట్ సమావేశం మేడారం లో ఎందుకు?
## - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి



కొత్తగూడ జనవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణా రాష్ట్రము లోని ఆదివాసీల అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని తేటతెల్లం అయిందని, రాష్ట్ర ముఖ్య మంత్రి గత మూడు రోజులుగా ఆదివాసీల ప్రాంతాలైనఆదిలాబాద్, ఖమ్మం,ములుగు జిల్లాల్లో పర్యటన చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వం,ఆదివాసీ ల అభివృద్ధి పట్ల ఏ విధానాలను అవలంభించ బోతుందో, ఆదివాసీ ల సంక్షేమం కోసం పని చేసే కార్యాలయాలకు నిధుల మంజూరు తో పాటు గా వాటి పనితీరు లో మెరుగు పర్చేందుకు ఆయా కార్యాలయం ల ద్వారా పలానా సంక్షేమ పథకాలు మీ కోసం ఈ విధానాలతో పథకాలు ప్రవేశ పెడుతామణి కానీ ఏ విషయమై ఎక్కడా మాట్లాడకుండా ఉండటం ఆదివాసీలను విస్మరించడమేనని,వారి పట్లపట్టింంపు లేనట్లుగా ఉందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,తీవ్రంగా విమర్శిస్తుందనీసోమవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని తుడుందెబ్బ ముఖ్య కార్యకర్తల సమావేశం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి మాట్లాడుతూ జనవరి 18,19.తేదీల్లో ఆదివాసీ పోరాట వీర వనితలు సమ్మక్క,సారలమ్మ యుద్ధ భూమిలో పర్యటన చేసి ఏదో గొప్ప గా ఆదివాసులను ఉద్ధరించడానికి వచ్చినట్లుగా నటించిన ముఖ్య మంత్రి రాష్ట్ర క్యాబినెట్ ను నిర్వహణ చేసి కనీసం ఆదివాసీ వీర వనితలు సమ్మక్క,సారలమ్మ ఆశయాలు నెరవేరస్తామనే మాట కాదుగదా,ఆదివాసుల ప్రాంతానికి వచ్చాము కదా అడవి బిడ్డలను ఆదుకోవడం కోసం ఏదోఒక హామీ ఇద్దామనే ఇంకిత జ్ఞానం లేకపోవడం విడ్డూరంగా,ఉందని,ఆదివాసీ బిడ్డనని,తనను గెల్పిస్తే ఆదివాసుల సమస్య లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి,పరిష్కారం చేస్తానని,ప్రభుత్వం లో కీలక మంత్రి పదవి లో కొనసాగుతున్న స్థానిక మంత్రి సీతక్క కూడ ఆదివాసీల అభివృద్ధి పట్ల రెండు ఏళ్ల ప్రభుత్వం లో ఎలాంటి హామీలు ఇచ్చిన దాకలాలు లేక పోవడం ఆదివాసీ జాతి ప్రజలు సదరు మంత్రి పై పెట్టుకున్న ఆశలు అడియాశలుగా మిగిలయాని,ప్రభుత్వం లో ఉన్న సీతక్క మీద ఆశ పెట్టుకున్న ఏజెన్సీ ప్రాంత యువత మా కోసం కనీసం ఏజెన్సీ డియస్సి,జి ఓ నంబర్ 3 పునరుద్దరణ,లేదా అదే స్థానం లో ఇంకేమైనా జి ఓ ను తీసుక వచ్చి 29శాఖ లలో ఉండబడిన ఉద్యోగ నియామకాల్లో అవకాశాలు కల్పించే దిశగా ఒక చట్టం తీసుకు వచ్చే విధంగా పాటు పడుతుందనిఅనుకుంటున్నారని అదే విధంగా, ఆదిలాబాద్,ఖమ్మం పర్యటన లో కూడ ఏమి హామీ ఇవ్వకుండా చేతులు దులపుకున్నారని,కనీసం ఐ టీ డీ ఎ ల పనితీరు,భారత రాజ్యాంగంలోని,హక్కులు,చట్టాల అమలు, పోడుభూములకు రక్షణ కల్పిస్తామని కూడ ఏ విషయం లోను ఆదివాసులకు హామీ ఇవ్వని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుఓట్లు వేసి ఆదివాసులు అండగా నిలబడి ప్రభుత్వం, ఏర్పాటు కు ప్రధాన కారణమైతే, అడవి బిడ్డలకు సియం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీల ప్రాంతం లో పర్యటన చేసి ఆదివాసులకు పంగనామాలు పెట్టిన సీఎం కు ఆ సమ్మక్క,సారలమ్మ లు కనువిప్పు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇకనైనా ఆదివాసుల పట్ల చిత్తశుద్ధి కనబర్చ కుంటే రా బోయే రోజుల్లో ఆదివాసులు తగిన గుణగుణపాఠం చెపుతారని హెచ్చరించారు.ఈ సమావేశం లోఅల్లెంజంపయ్య,సిద్దబోయిన సంజీవ్,ఈక విజయ్ కుమార్,బూర్క పవన్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించాలి

కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దామరకొండ ప్రవీణ్ కుమార్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం లోని 5 వ కౌన్సిలర్ జనరల్ ఉమెన్,6 కౌన్సిలర్ బీసీ జనరల్ 2 కౌన్సిల్ అభ్యర్థుల కోసం సోమవారం గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దామర కొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వారి యొక్క దరఖాస్తును డీసీసీ అధ్యక్షులు భూక్య ఉమా కార్యాలయం నందు ఇవ్వాలని, అదేవిధంగా పార్టీ నిర్ణయించిన బీఫామ్ ఇచ్చినటువంటి అభ్యర్థులను గెలిపించాలని, కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,ఎంపీ పోరిక బలరాంనాయక్, ఆధ్వర్యంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న సందర్భంగా మన పరిధిలోని రెండు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పార్టీకి ఇచ్చినట్లయితే అమీనాపురంలోని రెండు వార్డులలోఅభివృద్ధిని ఇంకా చేసే అవకాశం ఉన్నది కాబట్టి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఆరిద్రపు శ్రీనివాస్, లింగాల నేతాజీ,పోకల శ్రీనివాస్, జన్ను కట్టయ్య, ఏలియా, నదునూరి సారంగం,ఎర్రం శెట్టి అశోక్, శ్రీనివాస్, నాగేంద్రబాబు, కరుణాకర్, రమ, శ్రీనివాస్, సింగిరెడ్డి కర్ణాకర్, సాయికిరణ్, టి వెంకట రామ నరసయ్య, వెంకటరెడ్డి, కుమారస్వామి, ఎస్.వెంకన్న, బాలు నాయక్, పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



# నిజం నిర్భయంగా రాసే పత్రిక సూర్య నేటి దినపత్రిక

## - సూర్య నేటి దిన పత్రిక నూతన క్యాలెండరు ఆవిష్కరణ
## - నర్సంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) నరేష్ రెడ్డి



నర్సంపేట జనవరి 19,సూర్య ( మేజర్ న్యూస్ ) నర్సంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సిఐ) నరేష్ రెడ్డి చేతులమీద సూర్య నేటి దినపత్రిక పత్రిక క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంనికి వారధి గా ఉంటూ ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటడుతూ ఉండేది జర్నలిస్టే అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వంనికి వారధిగా ఉంటు ప్రజల సమస్యల కు అండగా ఉండాలని వారు అన్నారు. సూర్య నేటి దినపత్రిక ప్రజల మనన్నలు పొందిది. ఎప్పుడు ప్రజల పక్షణ ఉండే పత్రిక వాస్తావలు జరిగింది జరిగినట్టు ఎవరికి బయపడకుండా నిజాయితీ గా అందించే పత్రిక అని అన్నారు.ఈ కార్యక్రమలో రిపోర్టర్ మిత్రులు రవి, కృష్ణ, జె రవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఉపాధి అధికారి టి.రజిత



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 19మేజర్ న్యూస్): జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా ప్రముఖ సంస్థ అయిన వెంకట్ సాయి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అధీకృత జాన్ డీర్ ట్రాక్టర్ కంపెని డీలర్ ) నందు మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు ప్రాంతాల్లోని కంపెని సర్వీస్ విభాగాల్లో టెక్నీషియన్, మెకానిక్, హెల్పర్ గా ఉద్యోగ అవకాశాలను కల్పించడం కొరకు ఈ నెల 21 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు ఈ నెల 21న లిఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 2గంటల వరకు రూమ్ నెంబర్ 25,రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్) కురవి రోడ్ , మహబూబాబాద్ అడ్రస్ నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని అన్నారు.

# నూతన సిఐగా బాధ్యతల స్వీకరణ

## - నర్సంపేట పట్టణ సిఐ శ్రీనివాస్
## - పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐలు



నర్సంపేట జనవరి 19, సూర్య ( మేజర్ న్యూస్) నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన రఘుపతి రెడ్డి బదిలీ కావడంతో బదిలీపై శ్రీనివాస్ ఇక్కడకు రావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన సీఐ ని నర్సంపేట ఎస్ఐలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణకోసం నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమలో ఎస్ ఐ లు అరుణ్ గౌడ్, రవి కుమార్, మహిళ ఎస్ ఐ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపవద్దు

## - ప్రాణం నష్టం జరిగితే ఆ కుటుంబం బాధ ఎవరు తీర్చలేరు
## - సీఐ సూర్య ప్రకాష్




గూడూరు,జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): మద్యం తాగి వాహనాలు నడపవద్దని సీఐ సూర్యప్రకాష్ అన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనదారులు ఆటో జీబు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో భాగంగా సిఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ శివదర్ రెడ్డి నేత్రత్వంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ అనే వినూత్న అవగాహన కార్యక్రమం చేపట్టారని అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని ,ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని అలాంటి దుస్థితి మరెక్కడా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు.రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం,అజాగ్రత్త వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం చలానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని ప్రతి వాహనదారుడు గ్రహించి తప్పనిసరిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని హెచ్చరించారు.సేఫ్టీ ముఖ్యం మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్క పౌరుని బాధ్యత

## - ఎస్సై చిర్ర రమేష్ బాబు
## - డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డుభద్రతపై అవగాహన

నెల్లికుదురు జనవరి19 మేజర్ న్యూస్(సూర్య) రోడ్డు భద్రత ప్రతిఒక్కపౌరుని బాధ్యత,యువత బాధ్యతను విస్మరించకూడదనిఎస్సైచిర్ర రమేష్ బాబుఅన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో పోలీసుశాఖ, యూనిట్ సంయుక్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాలు జరగడానికి మద్యంసేవించి నడపడమే కారణమని, కుటుంబాలను విచ్ఛిన్నం చేసే ప్రమాదకరమైన అలవాటని,మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు.ఒక చిన్న నిర్లక్ష్యం జీవితకాల నష్టానికిదారితీస్తోందని అన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలోమొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, ట్రాఫిక్ సిగ్నల్లంఘన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్పకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బండి కాగితాలు లైసెన్సులతో ప్రయాణం చేయాలని, హెల్మెట్ లేని ప్రయాణంఅని అన్నారు.యువత రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూఅందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యా పకులు ప్రకాష్ కవి రాజు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, బాబు, సతీష్, అధ్యాపకేతర బృందం, వాలంటీర్లు పాల్గొన్నారు.



# భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

## - రూ.30 వేల జరిమానా
## - రేపోణి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు
## - ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి,జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి సోమవారం జీవిత ఖైదు శిక్ష విధిస్తూ మహబూబాబాద్ ప్రధాన జిల్లా,సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించిందని ఎస్సై పిల్లల రాజు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రేపోణి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మిడతపల్లి మంగమ్మ - ఉప్పలయ్య దంపతుల కుమార్తె రజితను మరిపేడ మండలం వీరారం గ్రామానికి చెందిన గుండె అజిత్ కి ఇచ్చి వివాహం చెయ్యగా వీరికి ఒక కుమారుడు సిద్దు,కూతురు వైష్ణవి కల్గిన కొన్ని రోజులకు భార్య భర్తలు ఇద్దరి మధ్య గొడవలు జరగగా రజిత పుట్టింటికి వచ్చి ఉంటుండగా హత్యకు గురైందని,మిడతపల్లి మంగమ్మ ఫిర్యాదు చేయగా వీరారం గ్రామానికి చెందిన గుండె అజిత్ నిందితుడిగా నమోదయ్యాడు. కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను కోర్టు పరిశీలించిన అనంతరం నిందితుడు నేరం చేసినట్లు రుజువవడంతో సీఆర్పీసీ సెక్షన్ 235(2) ప్రకారం జీవిత ఖైదుతో పాటు,10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.30 వేల జరిమానా విధించిందని,ఈ కేసును ప్రధాన జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.డి. అబ్దుల్ రఫీ విచారించారని,ప్రాసిక్యూషన్?ను ఇన్?చార్జ్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి వెంకటయ్య నడిపించగా, కోర్టు లైజన్ అధికారిగా జీనత్,ఎస్?ఐ, డీసీఆర్?బీ విధులు నిర్వహించగా, కేసు బ్రీఫింగ్?ను ఎస్సై రాజు దంతాలపల్లి,తొర్రూరు సిఐ గణేష్ చేపట్టారని,కేసు దర్యాప్తును మొదటగా ఎఫ్?ఐఆర్ నమోదు చేసిన అప్పటి ఎస్సై నందీప్ నిర్వహించగా, తరువాత విచారణను అప్పటి సిఐ చెరాలు పూర్తి చేసి చార్జ్?షీట్ దాఖలు చేశారని,కోర్టు డ్యూటీని కానిస్టేబుల్ మంగిలాల్ నిర్వర్తించారని,దంతాలపల్లి పోలీసుల సమిష్టి కృషితో నిందితుడికి శిక్ష ఖరారైందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ దంతాలపల్లి పోలీస్ లను అభినందించినట్లు ఎస్సై తెలిపారు.

# ముల్కనూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర వేలం పాటలు

## - రూ.6.18 లక్షల ఆదాయం



భీమదేవరపల్లి, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన వేలంపాటలు సోమవారం నిర్వహించారు. ఈ వేలంపాటల ద్వారా మొత్తం రూ.6 లక్షల 18 వేల ఆదాయం సమకూరినట్లు కొత్తకొండ ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు విక్రయించే హక్కును గొల్లెన మహేష్ రూ.1,35,000కు దక్కించుకోగా, ప్రత్యేక దర్శన టికెట్ల హక్కు మాడుగుల క్రాంతి కుమార్ రూ.1,45,000కు పొందారు. బెల్లం విక్రయ-సేకరణ హక్కు రూ.1,25,000కు, లడ్డు-పులిహోర విక్రయ హక్కును చిట్యాల నితిన్ రూ.1,71,000కు దక్కించుకున్నారు. జాతరలో కోళ్ల విక్రయ హక్కు మహమ్మద్ తఖిల్ పాషా రూ.42,000కు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో కిషన్ రావు మాట్లాడుతూ, నేటి నుంచే జాతరకు సంబంధించిన ఏర్పాట్ల పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్ట్రీక్స్ 5 నిమిషాల షాంపూ హెయిర్ కలర్‌కు ప్రచారకర్తగా జస్ప్రీత్ బుమ్రా




వరంగల్, జనవరి 19, మేజర్ న్యూస్, ప్రయాణాల్లో ఉండే నేటి తరం వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని హైజీనిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన ప్రముఖ హెయిర్ కేర్ బ్రాండ్ స్ట్రీక్స్, 'స్ట్రీక్స్ షాంపూ హెయిర్ కలర్ – 5 నిమిషాలు'ను ఆవిష్కరించింది. ఈ ఉత్పత్తికి భారత క్రికెట్ పేస్ ఐకాన్ జస్ప్రీత్ బుమ్రాను బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. "మైనే ఫాస్ట్, స్ట్రీక్స్ సూపర్ ఫాస్ట్" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రచారం వేగం, నమ్మకం, సులభమైన గ్రూమింగ్‌ను ప్రతిబింబిస్తోంది. ఆధునిక జీవనశైలికి తగ్గట్లుగా, కేవలం ఐదు నిమిషాల్లోనే హెయిర్ కలరింగ్ పూర్తి చేసేలా ఈ ఉత్పత్తిని రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. కేవలం రూ.10కే లభించే ఈ షాంపూ హెయిర్ కలర్, అమ్మోనియా, సల్ఫేట్లు లేకుండా బాదం నూనె, నోని సంగ్రహకాలతో తయారైంది. జుట్టుకు హాని లేకుండా మృదువైన, కండిషనింగ్ అనుభూతిని ఇస్తుందని స్ట్రీక్స్ పేర్కొంది. ముఖ్యంగా దక్షిణ భారత మార్కెట్ లో ఈ ఉత్పత్తికి అధిక అవకాశాలున్నాయని సంస్థ భావిస్తోంది. ఈ సందర్భంగా హెచ్‌ఆర్‌ఐ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రియాంక పూరి మాట్లాడుతూ, "వేగం, కచ్చితత్వానికి ప్రతీక అయిన బుమ్రా స్ట్రీక్స్ బ్రాండ్ ఆత్మకు అద్దం పడతాడు. నేటి వేగవంతమైన వినియోగదారులకు తగిన ఉత్పత్తిని అందించడమే మా లక్ష్యం" అన్నారు. జస్ప్రీత్ బుమ్రా మాట్లాడుతూ, "వేగం, స్థిరత్వం నా ఆటలో ఎంత ముఖ్యమో, గ్రూమింగ్‌లో కూడా అంతే. స్ట్రీక్స్ షాంపూ హెయిర్ కలర్ నా విలువలకు సరిపోతుంది" అని తెలిపారు.

# ఏకలవ్య విద్యార్థుల గిరిజన నృత్యం అద్వితీయం

**- మ్యూజిక్ టీచర్ రాజు, ప్రిన్సిపల్ గోవిందరావు బసుత్కర్ కృషికి ప్రశంసలు**



కొత్తగూడ జనవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య) మేడారంలో ఆదివారం రోజున జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన గిరిజన నృత్యం అందరి మన్ననలు పొందింది. పాఠశాల మ్యూజిక్ టీచర్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ గిరిజన నృత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించగా, ఈ నృత్య ప్రదర్శనను చూసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు "అత్యంత అద్భుతం" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. మేడారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఈ నృత్యం ఉండటంతో మంత్రి సీతక్క, తో పాటు జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లు, మ్యూజిక్ టీచర్ రాజును ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను అద్భుతంగా ప్రతిబింబించేలా విద్యార్థులను తీర్చిదిద్దిన తీరు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. అలాగే గిరిజన విద్యార్థుల్లో ఉన్న సహజ నైపుణ్యాన్ని గుర్తించి, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేలా నిరంతరం ప్రోత్సహిస్తున్న ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ గోవిందరాజు, అధ్యాపక బృందం, మ్యూజిక్ టీచర్ రాజు కృషిని మంత్రి సీతక్క ప్రత్యేకంగా కొనియాడారు. ఈ విజయం వెనుక పాఠశాల యాజమాన్యం చూపుతున్న అంకితభావం స్పష్టంగా కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఏకలవ్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



కొత్తగూడ జనవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలంలో విషాదం చోటుచేసుకుంది. మండలంలోని గాంధీనగర్ తండాకు చెందిన గుగులోతు మంజుల అనే వివాహిత కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుగు లోతు మంజుల గత కొద్ది రోజులుగా కుటుంబ సమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆమె, క్షణికావేశంలో గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంజుల మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనతో గాంధీనగర్ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# డివిజన్ ప్రజల భద్రతే తమ లక్ష్యం

**- కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్**

**- ప్రమాదాలు జరగకుండా పాత బావులకు ఇనుప కప్పుల ఏర్పాటు**



గీసుగొండ జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : డివిజన్ ప్రజల భద్రత తమ లక్ష్యమని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకమార్ అన్నారు. సోమవారం స్థానిక 16వ డివిజన్ పరిధి ధర్మారం లో ఉన్న మూడు,జాన్ పాక లోని ఒక పాత మంచినీటి బావులపై ఇనుప కప్పులు వేయించే కార్యక్రమాన్ని కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ చేపట్టారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చాలా కాలంగా ఉపయోగంలో లేని పాత బావులు ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉండటంతో,చిన్నపిల్లలు, పశువులు స్థానికులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ఈ ఇనుప కప్పులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలీన గ్రామాలలోని అన్ని పురాతన బావుల పైన కప్పులు వేయాలని ట్యాంకులకు ఇనుపమెట్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- వివిధ విభాగాలకు చెందిన 71 ఫిర్యాదుల స్వీకరణ**



వరంగల్ టౌన్, జనవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య, ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తం 71 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ , ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ,టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.